వ్యవసాయ కార్మికులకు జీవనభృతి అందించాలి

సిరికొండ, నవంబర్ 22 : వ్యవసాయ కార్మికులకు జీవనభృతి అందించాలని ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్ల రామకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ కార్మికులకు ఉపాధి రోజురోజుకూ కరువైందని, వారికి గుర్తింపు కూడా లేదన్నారు. గ్రామాల్లో పని లేక వలస వెళ్తున్న దుస్థితి నెలకొందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని తెలిపారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

బ్యాగులతో చిన్నారులు, పాఠశాల సిబ్బంది

ఖలీల్‌వాడి, నవంబర్ 22 : శ్రీరామ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో లండన్‌లో ఉంటున్న జిల్లాకు చెందిన భార్గవి-ఉదయ్‌కిరణ్ దంపతుల సహకారంతో కోటగల్లీ పాఠశాల విద్యార్థులకు బ్యాగులను శుక్రవారం అందజేశారు. 22 మంది విద్యార్థులకు బ్యాగులను అందించగా.. చింత భార్గవిని స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు శ్రీనివాస్, సభ్యుడు సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాంచందర్, ఉపాధ్యాయులు దయానంద్, సవిత, సౌందర్య, మమత, నందిని, సంతోష్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు తొర్లికొండ విద్యార్థి ఎంపిక

జక్రాన్‌పల్లి, నవంబర్ 22: రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు మండలంలోని తొర్లికొండ జడ్పీహెచ్ఎస్ విద్యార్థి విష్ణుచైతన్య ఎంపికైనట్లు పీడీ గంగామోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23 నుంచి 24 వరకు మెదక్ జిల్లా మసాయిపేటలో నిర్వహించనున్న 9వ రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. విష్ణుచైతన్యను హెచ్ఎం, ఎంఈవో శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు అభినందించారు.

రోటరీ ఆధ్వర్యంలో దంతవైద్య శిబిరం

దంత పరీక్షలు చేయించుకున్న విద్యార్థులు

ధర్పల్లి, నవంబర్ 22 : మండలంలోని మైలారం గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ దంత వైద్యుడు శ్రీనూ నాయక్ మాట్లాడుతూ..విద్యార్థులు ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రతిరోజూ దంతాలను శుభ్రం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి రాంప్రసాద్, ఎస్‌జీటీయూ అధ్యక్షుడు న్యావనంది గంగాధర్, హెచ్ఎం రమేశ్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు

3.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తి

- రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ
- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు వెల్లడి
- నందిపేట్, డొంకేశ్వర్ కొనుగోలు కేంద్రాల పరిశీలన

నందిపేట్ కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

నందిపేట్, నవంబర్ 22: వానకాలం-2024 సంబంధించి కొనుగోలు కేంద్రాల ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 3.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు తెలిపారు. డిసెంబర్ మొదటి వారం లోపు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తయ్యే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. మండల కేంద్రంతో పాటు డొంకేశ్వర్ గ్రామంలో సహకార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, ధాన్యం నిల్వలను పరిశీలించారు. కాంటా సందర్భంగా ఒక్కో బస్తాలో ఎంత ధాన్యం తూకం చేస్తున్నారు.. బస్తాలపై కొనుగోలు కేంద్రం వివరాలు, ధాన్యం రకం తదితర వివరాలను పొందుపరుస్తున్నారా లేదా అనే విషయాలను గమనించారు. రైస్‌మిల్లుల వద్ద తరుగు పేరిట ఏమైనా కోతలు విధిస్తున్నారా అని ఆరా తీయగా, ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఎక్కడ కూడా ఎలాంటి కోతలు అమలు చేయడం లేదని రైతులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నిరీక్షించకుండా క్రమపద్ధతిలో ధాన్యం బస్తాలను తూకం వేయించాలని, ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు వివరాలు నమోదు చేయాలని కలెక్టర్ నిర్వాహకులను ఆదేశించారు. సన్న ధాన్యానికి సంబంధించి సంపూర్ణ వంటి రకాలను సైతం మండల వ్యవసాయాధికారి ధ్రువీకరణతో ఫైన్ వెరైటీ కింద కొనుగోలు చేయవచ్చని సూచించారు. నిర్ణీత గడువులోపు రైతులకు బిల్లుల చెల్లింపులు జరిగేలా పక డ్బందీ పర్యవేక్షణ జరుపుతున్నామని, సన్నాలకు రూ.500 చొప్పున బోనస్ డబ్బులు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నాయని వివరించారు. ఎంపీడీవో కార్యాలయంలో సర్వే వివరాల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్, తహసీల్దార్ ఆనంద్‌కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, సొసైటీ చైర్మన్ మీసాల సుదర్శన్ ఉన్నారు.

అయోధ్య రాముడి ధనస్సుకు ప్రత్యేక పూజలు

పూజలందుకున్న అయోధ్య రాముని ధనస్సు

సుభాష్‌నగర్, నవంబర్ 22: జిల్లాకేంద్రంలోని సుభాష్‌నగర్ శ్రీ రామాలయంలో అయోధ్య రాముని ధనస్సుకు శుక్రవారం ప్రత్యేక పూజలునిర్వహించి, భక్తుల దర్శనార్థం ఆలయంలో ఉంచారు. అయోధ్య భాగ్యనగర్ సీతారామ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చల్లా శ్రీనివాస శాస్త్రి మాట్లాడుతూ శ్రీరాముడు 14 ఏండ్ల వనవాసానికి ప్రతీకగా కిలో బంగారం, 13 కిలోల వెండితో ధనస్సును తయారు చేయించినట్లు చెప్పారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశం నలుమూలల ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో రాముడి ధనస్సుకు పూజలు చేసి 2025 ఏప్రిల్ 6 తర్వాత అయోధ్య బలరామ మందిరానికి బహూకరిస్తామని వివరించారు. ఆలయ అర్చకుడు తులసీ కృష్ణమాచారి, ఆలయ కమిటీ అధ్యక్షురాలు సరళ, సమన్వయకర్త చంద్రశేఖర్ శాస్త్రి, భక్తులు పాల్గొన్నారు. పలు పూజలనంతరం రాముని ధనస్సు భద్రాచలానికి తరలించారు.

'తక్కువ వడ్డీకే రుణాలు'పై అవగాహన

ధర్పల్లి, నవంబర్ 22: తక్కువ వడ్డీకే రుణాలను అందిస్తున్న నేపథ్యంలో మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు అధికారులు శుక్రవారం బ్యాంకులో ప్రజలకు అవగాహన కల్పించారు. ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై వయో వృద్ధులకు అదనంగా 0.50 శాతం వడ్డీ, మాడ్‌గేజ్, రైతు నేస్తం విద్య, వ్యాపార, వాహనం, బంగారు ఆభరణాలపై తక్కువ వడ్డీకే రుణాలు అందజేస్తున్నట్లు వివరించారు. ఇతర బ్యాంకుల్లో ఎక్కువ వడ్డీకి రుణాలు తీసుకున్న వారికి కూడా టేకోవర్ రుణాలపై అదనపు రుణసౌకర్యం తమ బ్యాంకు కల్పిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

రేపు 'ఎన్ఎంఎంఎస్' పరీక్ష

- పరీక్షా కేంద్రాల వద్ద 163 సెక్షన్ అమలు
- ఇన్‌చార్జి సీపీ సింధూశర్మ

వినాయక్‌నగర్, నవంబర్ 22: నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల పరిధిలో ఈ నెల 24న నిర్వహించనున్న ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్) పరీక్ష కేంద్రాల వద్ద బీఎన్ఎస్ 163 సెక్షన్ అమలులో ఉంటుందని ఇన్‌చార్జి సీపీ సింధూశర్మ తెలిపారు. ఈ మేరకు ఆమె శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పరీక్ష ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 100 మీటర్ల వరకు పరీక్షలు రాసేందుకు వచ్చే అభ్యర్థులకు తప్ప ఇతరులకు ఎలాంటి అనుమతులు లేవని స్పష్టం చేశారు. ఇద్దరు అంతకన్నా ఎక్కువ మంది గుంపులు గుంపులుగా ఉండరాదని సూచించారు. కేంద్రాలు ఉన్న ప్రాంతాల్లో అన్ని జిరాక్స్ సెంటర్లను ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మూసి ఉంచాలని ఇన్‌చార్జి సీపీ ఆదేశించారు.

నిజామాబాద్ జల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల, నిజామాబాద్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ బాబుకు న్యాయవాదులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం జడ్జిల చాంబర్లలో బార్ అధ్యక్షుడు జగన్‌మోహన్ ఆధ్వర్యంలో వారిని న్యాయవాదులు కలిసి పూలమాలలు, స్వీట్స్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు రాజ్‌కుమార్ సుబేదార్, రాజు, వసంత్ రావు, శ్రీకాంత్, ఆర్ఎస్ఎల్ గౌడ్, ఆశ నారాయణ, వినయ్ కుమార్, బిట్ల రవి, చిన్యా నాయక్, అపూర్వ, ఉదయ కృష్ణ, ప్రమోద్, శుభం, రాజు, కేశవరావు తదితరులు ఉన్నారు.

-వినాయక్‌నగర్, నవంబర్ 22

సత్యసాయి జయంతి వేడుకలకు తరలిరావాలి

ధర్పల్లి, నవంబర్ 22 : మండల కేంద్రంలోని సత్యసాయి సేవా సదన్‌లో శనివారం నిర్వహించనున్న సత్యసాయి జయంతి వేడుకలకు మండలంలోని సాయి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని సత్యసాయి సేవా సమితి మండల కన్వీనర్ మల్లగి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఉదయం 6 గంటల నుంచి ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.

అలుక కిషన్‌కు అవార్డు ప్రదానం

ఖలీల్‌వాడి, నవంబర్ 21: నిజామాబాద్ జిల్లాకు చెందిన తెలంగాణ గెజిటెడ్ అసోసియేషన్ అధ్యక్షుడు అలుక కిషన్‌కు ఢిల్లీలోని భారతి యువ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేశరత్న అవార్డు ప్రకటించారు. రతన్‌టాటా జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఈ అవార్డును శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు మెహిత్ నారాయణ కిషన్‌కు అందజేశారు.

టీయూ భూములను రక్షించండి

అదనపు కలెక్టర్‌కు పీడీఎస్‌యూ నాయకుల వినతి

అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న పీడీఎస్‌యూ ప్రతినిధులు

డిచ్‌పల్లి/కంఠేశ్వర్, నవంబర్ 22 : కబ్జాదారుల నుంచి తెలంగాణ యూనివర్సిటీ భూములను స్వాధీనం చేసుకొని కాపాడాలని, వర్సిటీ చుట్టూ ప్రహరీ నిర్మించాలని పీడీఎస్‌యూ నాయకులు కోరారు. ఈ మేరకు వారు అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేశ్ మాట్లాడుతూ.. వర్సిటీకి చెందిన 54 ఎకరాల భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కబ్జాదారులు నుంచి కాపాడి వర్సిటీకి అప్పగించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో పీడీఎస్‌యూ నాయకులు తరుణ్, మహేశ్, సృజన్ ఉన్నారు.

మాలల సింహగర్జన పోస్టర్ల ఆవిష్కరణ

ఖలీల్‌వాడి, నవంబర్ 22 : ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 1న సింహగర్జన నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్లను నగరంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర కో-కన్వీనర్ ఎడ్ల నాగరాజు, అంగరి ప్రదీప్, జేఏసీ చైర్మన్ ఆనంపల్లి ఎల్లయ్య, కో-చైర్మన్లు దేవదాసు, ఉదయ్ కుమార్, ఎస్సీసెల్ అధ్యక్షుడు నీలగిరి రాజు ఆవిష్కరించారు. సింహగర్జనకు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో అశోక్, దయాసాగర్, దయానంద్, వజియ్, రామచంద్ర, లింగన్న, కిష్టయ్య, నారాయణ, కరుణాకర్, కిష్టన్న పాల్గొన్నారు.

స్కూల్ బస్సు ఢీకొని ఒకరికి తీవ్రగాయాలు

వినాయక్‌నగర్, నవంబర్ 22: నగరంలోని వినాయక్‌నగర్ ప్రాంతంలో శుక్రవారం సాయంత్రం ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. మోపాల్ మండలం కులాస్‌పూర్ గ్రామానికి చెందిన పీర్‌సింగ్ బైక్‌పై వెళ్తుండగా వినాయక్‌నగర్ ప్రాంతంలో ఓ ప్రైవేటు స్కూల్ బస్సు అతడిని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో బైక్ పై నుంచి కిందపడిపోయిన పీర్‌సింగ్‌కు తీవ్రగాయాలు కావడంతో స్థానికులు వెంటనే దవాఖానకు తరలించారు. నాల్గో టౌన్ పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, వివరాలు సేకరించారు.

పాఠశాలల తనిఖీ

మోర్తాడ్, నవంబర్ 22: కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల, కమ్మర్‌పల్లిలోని కేజీబీవీని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తనిఖీ చేశారు. ఆయన విద్యార్థులతో మాట్లాడి, ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులను చదివించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈసందర్భంగా ఆయన ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయుల బోధన ఆకట్టుకునేలా ఉంటే విద్యార్థులకు ఆసక్తి పెరుగుతుందని చెప్పారు. 3, 6, 9వ తరగతి విద్యార్థులను ఎన్ఏఎస్ పరీక్షకు సిద్ధం చేయాలని సూచించారు. టెన్త్ విద్యార్థులు 10 జీపీఏ సాధించి ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించాలని కోరారు. ఆయన వెంట ఎంఈవో ఆంధ్రయ్య, హెచ్ఎంలు రాజన్న, గిరిధర్, కేజీబీవీ ప్రత్యేకాధికారిణి గంగామణి, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఉప్లూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తున్న డీఈవో

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist. Nizamabad** agreed to accord Loan to Borrower: **Dedavath Ramesh** S/o Dedavath Lalu, Occ: Business, R/o H.No.6-75/10, Krishna Nagar, Makloor (V&M) Nizamabad (Dist) mortgage of the schedule referred property of **Dedavath Neela** W/o Dedavath Ramesh. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **5 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this Notice

SCHEDULE PROPERTY

The Existing Open Place bearing G.P.No.6-75/1, vide Assessment No. 1029 **admeasuring 250.83 Sq.Yds or 209.71 Sq.Mtrs** situated at Krishna Nagar, Makloor Village, Makloor (M), Nizamabad District, within the Gram Panchayat limits of Makloor Village, Regn.Sub District Nizamabad (Rural) and Dist.Regn Nizamabad.

Bounded as below: North : House of Dangi Shankar, **South :** House of Dedavath Mohan, **East :** House of Dangi Chandu, **West :** Main Road (Gottumukula to Nizamabad)

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad, Cell:9848094409

మొరం రోడ్డు పనులు ప్రారంభం

రెంజల్, నవంబర్ 22: సాటాపూర్ గ్రామంలో పంట పొలాల వెళ్లే దారికి మొరం రోడ్డు పనులను శుక్రవారం ప్రారంభించినట్లు మాజీ ఎంపీపీ మోబిన్‌ఖాన్ తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5లక్షలతో పెదమ్మతల్లి గుడి నుంచి మొండివాగు వరకు రోడ్డు పనులను చేపడుతామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జావిదుద్దీన్, లచ్చేవార్ నితిన్, మండల సీనియర్ నాయకుడు హాజీ ఖాన్, రాకేశ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

చెరువు పరిశుభ్రత పనుల పరిశీలన

ఆర్మూర్‌టౌన్, నవంబర్22: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మల్లారెడ్డి చెరువు పరిశుభ్రత పనులను శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య పరిశీలించారు. చెరువులోని వర్థ్యాలను మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది తొలగించారు. మల్లారెడ్డి చెరువు నీటిని లిక్విడ్ ట్రీ ఢిల్లీ ఎన్సీఆర్ బృందం సభ్యులు పరిశీలించారు. సైనో బాక్టీరియాపై పరిశోధన నిమిత్తం ఆర్మూర్ పట్టణంలోని మల్లారెడ్డి చెరువును బృందం సభ్యులు పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్నా, కౌన్సిలర్ గంగామోహన్ చక్రు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist. Nizamabad** agreed to accord Loan to **Kulachari Venkateshwar Rao** S/o Late Kulachari Narsingh Rao, Age 52 Yrs, Occ:Business, R/o H.No.12-4-22, Arsapally, Opp:Post Office, Nizamabad of Nizamabad (Dist) (Borrower / Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(5) days** of this notice. The objections raised afterwards shall be deemed to be „Waived" and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.Hence this notice

SCHEDULE "B-2" PROPERTY

(Allotted to Second Party Sri K.Venkateshwar Rao S/o Late Sri K.Narsing Rao) The Existing part of Open place (Dismantled House) bearing Municipal No.12-3-287 part of 287/1 and 12-5-406/B measuring 513.10 Sq.Yards or 429.00 Sq.Meters, situated in Ward No.(12), Block No.(3) at Arsapally, Nizamabad within the Municipal Corporation Limits of Nizamabad and Regn.Sub-Dist.and Regn.Dist.Nizamabad **Total Area: 513.10 Sq.Yds or 429.00 Sq.Mtrs**

Bounded as: North:: 25"-0" wide Road, **South ::** House of Neighbours **East ::** Schedue – "B" and "B-1" property allotted to Second Party Sri K.Venkateshwar Rao and then 33"-0" Wide Road, **West ::** Road

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad, Cell:9848094409

బోర్గాంలో డెంగ్యూ పాజిటివ్

రెంజల్, నవంబర్ 22: మండలంలోని బోర్గాం గ్రామంలో 27ఏండ్ల వయస్సు ఉన్న శ్రీనివాస్ అనే వ్యక్తికి డెంగ్యూ పాజిటివ్ నమోదుకాగా ఆ ఇంటిని శుక్రవారం మండల అరోగ్య, వైద్య సహాయకులు సందర్శించారు. ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

విజయవంతం చేయాలి

ఆర్మూర్‌టౌన్, నవంబర్22: బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చి 11 ఏండ్లు పూర్తి అవుతున్నా హామీలు నెరవేర్చడం లేదని సీపీఐఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి దేవారాం అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ తీరుపై ఈ నెల 26న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మదర్ ఫీడింగ్ క్యాబిన్ ప్రారంభం

ఆర్మూర్‌టౌన్, నవంబర్22: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో మదర్ ఫీడింగ్ క్యాబిన్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం సరస్వతి మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంతో మహిళలు తమ చిన్నారులతో ఎక్కువ మంది వస్తున్నారని వారి కోసం క్యాబిన్‌ను లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం సభ్యులు ఏర్పాటు చేశారని అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం అధ్యక్షుడు పృథ్వీరాజ్, డిపో మెనేజర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ వినియోగంపై హెచ్ఎంలు, ఉపాధ్యాయులకు శిక్షణ

శిక్షణ ఇస్తున్న సాంకేతిక నిపుణుడు

బాల్కొండ, నవంబర్ 22: హెచ్ఎంలు, ఉపాధ్యాయులకు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ (ఐఎఫ్‌పీ)పై శుక్రవారం మండల కేంద్రంలోని పాఠశాలలో శిక్షణ ఇచ్చారు. కాంప్లెక్స్ హెచ్ఎం రాజేందర్‌కుమార్ మాట్లాడుతూ ఇప్పటివరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్లాక్ బోర్డుపై ఉపాధ్యాయులు బోధిస్తున్నారని, తాజాగా బ్లాక్ బోర్డు స్థానంలో ఐఎఫ్‌పీ స్క్రీన్లను అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపారు. దీనిపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నారని అన్నారు. ఈ ఐఎఫ్‌పీ స్క్రీన్లు ఆడియో, వీడియో కంటెంట్లను ప్లే చేయడానికి, స్టోర్ చేయటానికి ఉపయోగపడుతాయని అన్నారు. త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. హైదరాబాద్ నుంచి వచ్చిన సాంకేతిక నిపుణుడు రాకేశ్ ఐఎఫ్‌పీ స్క్రీన్లను వినియోగించే విధానంపై శిక్షణ ఇచ్చారు.

2న కలెక్టరేట్ల ముట్టడి

మాట్లాడుతున్న ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

బోధన్, నవంబర్ 22: వ్యవసాయ కూలీలకు జీవనభృతిని అమలుచేయాలనే డిమాండ్‌తో వచ్చే నెల 2న కలెక్టరేట్ కార్యాలయాలను ముట్టడించనున్నామని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) రాష్ట్ర కార్యదర్శి పి.రామకృష్ణ తెలిపారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఏఐపీకేఎంఎస్ బోధన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మికుల సదస్సు నిర్వహించారు. సదస్సులో ముఖ్యవక్తగా పాల్గొన్న రామకృష్ణ మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు రూ.12 వేల జీవనభృతి అమలుచేస్తామని ఎన్నికలకు ముందు చెప్పిన కాంగ్రెస్ ఏడాది గడుస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. చలో కలెక్టరేట్ ఆందోళన కార్యక్రమానికి వ్యవసాయ కూలీలు తరలిరావాలని కోరారు. ఏఐపీకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పి.రాజేశ్వర్, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.గంగాధర్, జిల్లా కార్యదర్శి కిషన్, జిల్లా నాయకులు ఎస్‌కే నసీర్, సాయారెడ్డి, లైన్ బోధన్ డివిజన్ నాయకుడు మల్లేశ్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుమ్ముల గంగాధర్ పాల్గొన్నారు.

రేపు బోధన్‌లో కమ్మ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం

బోధన్, నవంబర్ 22: పట్టణ శివారులోని కమ్మ సంఘం భవనం ప్రాంగణంలో కమ్మ కులస్తుల కార్తీక మాసం ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించనున్నట్లు బోధన్ కమ్మ సంఘం అధ్యక్షుడు పల్లెంపాటి శివన్నారాయణ, కార్యదర్శి హరనాథ్‌బాబు, కోశాధికారి పల్లెంపాటి శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వన భోజనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు ఉంటాయని తెలిపారు.

పాప నాగమ్మకు బోనాలు

బోధన్ పట్టణ శివారులోని బెల్లాల్ చెరువు కట్టపై రైతులు కార్తీకమాసం సందర్భంగా శుక్రవారం ఉత్సవం నిర్వహించారు. పాప నాగమ్మ ఆలయానికి బోనాలతో వెళ్లి నైవేద్యాలు సమర్పించారు. పాప నాగమ్మ తోరణం వద్ద బోధన్ బెల్లాల్ తర్వా రైతులు అన్నదానం చేశారు.

– బోధన్, నవంబర్ 22

ఆరోగ్య సమస్యలపై అవగాహన

వేల్పూర్, నవంబర్ 22: మండల కేంద్రంలో శుక్రవారం ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఇంటి చుట్టూ పిచ్చిమొక్కలు, మురుగునీరు లేకుండా చూసుకోవాలని సూచించారు.

గుంత పూడ్చివేత

ఆర్మూర్‌టౌన్, నవంబర్22: ఆర్మూర్ పట్టణంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో రోడ్డుపై ఏర్పడిన గుంతను సీపీఎం నాయకుడు ఎల్లయ్య శుక్రవారం ఉదయం కంకరతో పూడ్చి వేశారు. పలు చోట్ల ఉన్న గుంతలను అధికారులు పూడ్చి వేయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఎడపల్లి, నవంబర్ 22: ఎడపల్లి విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని బోధన్ రూరల్ సంగెం, కల్దుర్కి, ఎడపల్లి మండలం మంగళ్‌పాడ్, రెంజల్ మండలం తాడ్‌బిలోలి గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ ప్రభాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పోస్టర్ల ఆవిష్కరణ

ఆర్మూర్‌టౌన్, నవంబర్22: చలో పార్లమెంట్ పోస్టర్లను పట్టణంలో ఏఐప